50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. NH. No. L. 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 27-6-1980

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 648
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

M. B, B S.
B. Tech
entrance
1st Batch From 26-5-80
Raju Tutorials
Near V. R. College
NELLORE Phone : 1843



ఉదయవేళనే అస్తమించిన ఉదయభానుడు

# సాహసమే సంజయ్ పాలిట మృత్యుదేవత అయింది!

సంజయ్ యిక లేరు.

సంజయ్ ఒక కలగా కరిగిపోయారు; ఒక కథగా మిగిలిపోయారు. భారత రాజకీయాకాశంలో ఒక మెరుపు మెరిసి మాయమైంది; ఒక ఉరుము ఉరిమి మూగవోయింది.

23 తేది ఉదయం 8 గంటల ప్రాంతంలో ఢిల్లీ గగనవీధులలో సాహసవిన్యాసాలు చేస్తూ, ఒక విమానం హఠాత్తుగా నేలకూలింది. దాంతోపాటు, దేశ రాజకీయాంబరవథంలో సాహసయాత్ర సాగిస్తున్న ఒక యువకుడు అకస్మాత్తుగా నేలకొరిగాడు. అది అత్యంత విషాదమరణం. కాదు, అత్యంత సాహసమరణం.

ప్రతి ఉదయం విమానయానం సంజయ్ హాబీ అట. మాధవరావు సింధియాతోనో, మరే మిత్రునితోనో కలిసి, దాదాపు గంటసేపు ఆకాశంలో విహరించడం ఆతని దినచర్యలో తొలి కార్యక్రమమట. ఆ షికారు కూడా ఎంతో సాహసంతో సాగందే ఆతనికి తృప్తివుండేదికాదట. విమానం చేత చిత్ర విచిత్ర విన్యాసాలు చేయించి ఆనందించేవాడట. ఆ రోజు ఉదయం 7-30కి యింట్లోంచి బయల్దేరి, ప్రక్కనే వున్న ఫ్లయింగ్ క్లబ్‌కెళ్ళి, కెప్టెన్ సుభాష్‌చంద్ర సక్సేనా అనే వైమానిక శిక్షకుడ్ని వెంటబెట్టుకొని, సరిగ్గా 7.58కి విమానమెక్కారు. అది ఒకే యింజను రెండు సీట్లూ వున్న పిట్స్ ఎస్-2ఎ అనే చిన్న విమానమట. అందులో ఆకాశానికెగిరిన సంజయ్ క్షణాల్లో విన్యాసాలు చేయడం మొదలుపెట్టారు. [illegible] నుంచి నేరుగా [illegible] చేయడం, మరుక్షణంలో పైకెగరడం. 'పిల్లిమొగ్గలు వెయ్యడం' అంటామే; అల్లా వేయించడం మొదలుపెట్టారు. విమానం క్రిందికైతే వేగంగా దిగిందికాని, పైకి లేవలేకపోయింది; చెట్టుకు గుద్దుకుని, నేలకూలింది. అంతే, సంజయ్ కథ సమాప్తమైపోయింది.

—కొరవ 2వ పేజీలో

## అమ్మా! నేవెళ్తున్నా!

ఇదీ ఇందిరాగాంధీతో సంజయ్ చివరిమాట. విమానం ఎక్కడానికి వెళ్ళబోతూ అన్నాడట (Mummy, I am off). అంతే, మళ్ళీ తిరిగిరాలేదు. అదే తల్లికి కడపటి వీడ్కోలయింది. ఆమాట గుర్తుకొచ్చినప్పుడంతా ఆ తల్లి గుండె చెరువై వుంటుందేమో. జీవితాంతం!

# పూర్ణపురుషుడు శ్రీ గిరి



సేవలో, వివిధ అధికార హోదాల బాధ్యతలతో పండిన పరిపూర్ణ జీవి శ్రీ వి.వి. గిరి 24వ తేది ఉదయం మద్రాసులోని తన స్వగృహంలో ప్రశాంతంగా కన్నుమూశారు.

ఉదయం ఐదున్నరకు లేచారు, కాలకృత్యాలు తీర్చుకొని, మళ్ళీ పడకమీద వాలారు. సేవకుడుపాలు తెచ్చాడు, చలనం లేదు. వెంటనే డాక్టర్ను పిలిచారు. మరణించాడని ఆయన చెప్పారు. జీవితం ఎంత గొప్పగా జరిగిపోయిందో, ఆయన మరణమూ అంత హుందాగానే సంభవించింది.

ఆయనకు సంవత్సరం క్రితం కాలోలు గుండెపోటు వచ్చింది, కోలుకున్నారు. ఇది రెండవపోటు, సందడి చప్పుడు లేకుండా వచ్చింది, మనిషినే తీసుకుపోయింది. గిరిగారి వయస్సు 86 సంవత్సరాలు. ఆయనకు పదకొండుమంది సంతానం, నలుగురు కొడుకులు, ఏడుగురు కుమార్తెలు. మాజీపార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి ఆయన పెద్దకుమారుడు.

గిరిగారు బారిష్టరు, లా వియర్ గా ప్రకాశం పంతులుగారితోటి సంబంధం, జీవితాంతం రాజకీయ అనుబంధంగా కొనసాగింది. గిరిగారు ఐర్లాండు స్వాతంత్ర్య పోరాటంతో పున్తేజితులై, మన దేశ స్వాతంత్ర్యయోధులై జైలుశిక్షలనుభవించారు. ట్రేడ్‌యూనియన్ ఉద్యమానికి, ముఖ్యంగా రైల్వే కార్మికోద్యమానికి మూలపురుషుల్లో ఆయన ప్రముఖుడు. కార్మిక నాయకుడుగానే ఆయన ప్రఖ్యాతుడు. ఆ రెండు సంస్థల అధ్యక్షపదవి నెరపాడు. తర్వాత ఏ అధికార పదవిలో వున్నా ఆయన కార్మిక పక్షపాతిగానే వుండినారు. 1975లో రాష్ట్రపతిగా వుండి కూడా రైల్వేసమ్మె నివారణకు ఎంతో కృషి చేశారు. జీవితాంతం రాజకీయ అనుబంధాలకు అతీతంగా కార్మికవర్గాల ప్రేమ గౌరవాలను చూరగొన్న నాయకుడు శ్రీ గిరి.

ఆయన కార్మికసేవ, 1937 మద్రాసు

—కొరవ 2వ పేజీలో

## నెల్లూరు వియ్యం

స్వర్గీయ శ్రీ గిరి నెల్లూరు వియ్యంకుడు. తన కుమార్తెను శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య పెద్ద కుమారునికిచ్చారు. తన కుమారునికి శ్రీ విస్సా రాజగోపాలరావు కుమార్తెను చేసుకున్నారు. ఆ బాంధవ్యమే ఆయన నెల్లూరు అనుబంధానికి ముఖ్యహేతువైంది.

# కొత్తపాళెం సర్పంచ్‌కి మార్క్సిస్టుల బెదరింపు?

నెల్లూరు తాలూకా కొత్తపాళెంలో మార్క్సిస్టులు బెదిరింపు ధోరణిలో వున్నట్లున్నారు. అమధ్య ఆ గ్రామ హరిజనులలోని రెండువర్గాలు కొట్టుకోవడం, ఒకరు దుర్మరణం పాల్గావడం, రెండవ వర్గానికి చెందిన కొందరు అరెస్టుగావింప బడడం జరిగింది. దానిమీదట మార్క్సిస్టు నాయకుడు శ్రీ లసురాజు, ఆ గ్రామ రైతు, కాంగ్రెస్‌ఐ వారిలో చీలికవచ్చింది. హరిజనులలో మార్క్సిస్టుల ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నవారి విరసంతు లోంచి, దోపిడీ పరిపంత ఒకవర్గం వేరైందట. హరిజనులలో వేరైన వర్గానిదే మెజారిటీ అట మొన్న దారుణంగా చంపబడిన వ్యక్తి ఈ మెజారిటీవర్గానికి చెందినవాడట. హరిజనులు హరిజనులు కొట్టుకొని చంపు

## జిల్లావార్తలు

### రేవూరు భార్యాపిల్లల గొంతుకోత
### డి. సి. పల్లె కండక్టర్ దోపిడి
### కొమ్మలపూడి కరెంటు ఏమైంది?
### సైదాపురం ఏటికి వంతెనెప్పుడు?

సర్‌పంచ్ అయిన శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డికి చెప్పిపంపారట- 'హరిజనుల మధ్య రాజీచేస్తే సరి వుంది; లేకుంటే ఆయన (చంద్రశేఖరరెడ్డి) అంతు తేల్చుకుంటాం' అనేవిధంగా ఒక బెదరింపు పంపారట. ఆ బెదరింపు విషయాన్ని చంద్రశేఖరరెడ్డి పోలీస్‌కు తెలియజేశాడో లేదో తెలియదు.

ఇది చాలా తీవ్రమైన విషయం. మార్క్సిస్టులు బెదరించడమంటే, వాళ్ళు ఏదో ఒక అఘాయిత్యాన్ని తలపెట్టి ఈ విధంగా చెప్పిపంపి పూటారనుకోవడం పొరపాటుగాదు. కొత్తపాళెం హరిజనులకు, రైతులకు ఎప్పుడూ బద్ధవైరం. దౌర్జన్యాలతో, హింసాకాండలతో, అరాచక కృత్యాలతో హరిజనులు రైతులను బెదరగొట్టివేశారు. అప్పటినుండి రైతులు తీవచ్చువాలుగా పడివున్నారు; వ్యవసాయపు కార్యకలాపాలకు వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివున్నారు. హరిజనులకు మార్క్సిస్టుల నాయకత్వం. కొత్తపాళాన్ని కేంద్రంగా చేసుకొని, మార్క్సిస్టులు చుట్టుప్రక్కల గ్రామాలలో లేని రైతులకు వ్యతిరేకంగా సంఘటితపరచి, తమపార్టీ బలాన్ని వ్యాపింపజేసుకుంటున్నారు మొన్న రైటింగు జరిగి, ఒకరుచచ్చే వరకు, హరిజనులందరూ ఒకచే; అందరూ సమైక్యంగా రైతులను హింసించినవారే. కుంటే రైతులకు ఏమి సంబంధం? తమ నాయకత్వానపన్న హరిజనులమధ్య తాము రాజీచేయవలసిందిపోయి రాజీచేయమని చంద్రశేఖరరెడ్డిని బెదరించడమేమిటి? అది కాదు సంగతి. చీలిపోయినవర్గంవారికి రైతుల సహకారం లభించి, కేసులబలమై, అంతలి వారికి శిక్షలు గిక్షలు పడితే, ఆ వూళ్ళో తమ పార్టీ దెబ్బతినిపోతుంది; ఆ వూళ్లో దెబ్బతింటే, చుట్టుప్రక్క గ్రామాల్లోకూడా పట్టు లేకుండాపోతుంది ఆ పరిస్థితిని నివారించుకోడానికి, రైతులను బెదరించి వారి సహాయ సహకారాలు అందకుండా చేసి తద్వారా చనిపోయిన హరిజనుని వర్గంలో భయంకల్పించి, సాక్షులు గిక్షులు ముందుకు రాకుండాచేసి, హత్యానేరం రుజువుకాకుండా చేసుకోవాలనే పన్నాగంతోనే దువ్వూరు చంద్రశేఖరరెడ్డికి బెదరింపు వర్తమానం పంపివుంటారని అనుమానించబడుతున్నది

ఏమైనా మార్క్సిస్టుల బెదరింపు తేలిగ్గా త్రోసిపేయదగింది కాదు పోలిస్ దీనిని గమనించి తగినవిధంగా వ్యవహరించగలదని ఆశిస్తాము.

### రేవూరు గొంతుకోతలు

ఆత్మకూరు తాలూకా రేవూరులో మొన్న 16 వేది రాత్రి ఒక నరపశువు తనభార్యను, ఇద్దరుపిల్లలను దారుణంగా చూరుకత్తితో గొంతుకోశాడట. అదృష్టం బాగుండబట్టి తల్లి, ఒకబిడ్డ బ్రతికి బయటపడ్డారు. ఏడాదిబిడ్డ ఒక పసిగుడ్డు మాత్రం చనిపోయింది.

కర్లగుంట పెంచలయ్య (28) అనే రజక యువకుడు 16 తేదీ రాత్రి బాగా త్రాగి, ఇంటికివచ్చి తండ్రితో తగువుపెట్టుకున్నాడట. అతనికి తన భార్య ప్రమీల (25) మీద ఎప్పటినుంచో అనుమానమట. ఆ కోపం, ఈ అనుమానం రెండింటితో నిషాలో భార్య మెడపట్టుకుని చూరుకత్తితో కోశాడట. అంతటితో ఆగక బయట పండుకొనివుండిన తన ఇద్దరు పిల్లలు నాగరాజా (3) కుసుమ (1) లను ఇంట్లోకి ఈడ్చుకొనిపోయి, తలుపులు బిగించి కత్తితో గొంతుకోయడం మొదలు పెట్టాడట. ఈలోగా చుట్టుప్రక్కలవారు తలుపులు పగులగొట్టి ఆ పసికందులను రక్షించారు.

ముగ్గురినీ వెంటనే ఆస్పత్రికిపంపారు. కుసుమ అనే పసిగుడ్డుమాత్రం ప్రాణాలు కోల్పోయింది. పెంచలయ్యను పోలీసులు అరెస్టుచేశారు. ఇటువంటి దానవులను శిక్షించడానికి మన శిక్షాస్మృతి సరిపోదండీ. . . .

—కొరవ 10 పేజీలో

# 'అపేర్' నిర్మాణంలో ఆలస్యమెందుకు?

నిరుడు మేనెలలో సంభవించిన పెనుతుఫానుదాటికి నేలమట్టమైపోయిన గ్రామాలలో ఇళ్ళుకట్టించడానికి ఒంగోలుజిల్లాలో అపేర్‌సంస్థ పెద్దఎత్తున కృషి జరుపుతున్నది, ఈ జిల్లాలో మొత్తం 1,030 ఇళ్ళు కడతారట. పీటన్నిటినీ సముద్రం ఒడ్డునవుండే పట్టుపాకాలలోనే నిర్మిస్తారు. ఒక్కొక్క యింటికి 4 వేలు ఖర్చుఅవుతుందట. దీనిలో సగం అపేర్ భరిస్తుంది, మిగతాసగం ప్రభుత్వం రుణంగా యిస్తుంది.

అపేర్‌సంస్థ అధికారులు తమ గృహనిర్మాణాన్ని గతఫిబ్రవరిలో ప్రారంభించారు. ఒంగోలుకు 10 మైళ్ళదూరంలోనే వున్న కొత్తపట్నంలో మొదట కడుతున్నారు ఇక్కడ మొత్తం ఆరువందల యిళ్ళు కట్టవలసివుంటే, ఇప్పటికి 170 యిళ్లు మాత్రం పూర్తయ్యాయట మిగతా యిళ్ళు వచ్చేనెలాఖరుకు పూర్తవుతాయట.

ఈ గృహనిర్మాణంపట్ల జెస్తరు విపరీతమైన ఆసక్తిచూపుతున్నారు ఇంటికి పునాదులు తియడం, ఇటుకలు గిటుకలు చేరవేయడంవంటి పనులన్నింటినీ జెస్తలే, ఎవరికివారుగా స్వచ్ఛందంగా చేసుకొంటున్నారు. పీరి ఈ సహకారంవల్లనే పని త్వరితంగా జరుగుతున్నదని 'అపేర్' అధికారులంటున్నారు దీనివల్ల ఖర్చుకూడా చాలా తగ్గుతున్నదట. మంచిదేకదా!

ఈ ఇళ్ళకు సంబంధించి ప్రభుత్వం తరపు నుంచి కూడా ఎటువంటి ఇబ్బందీ ఎదురుకావడంలేదట. కలెక్టరు శ్రీ అగర్‌వాల్ జాయింట్ కలెక్టరు కుమారి సుజాతారావు

## ఒంగోలు

తమకు ఎంతగానో సహకరించారని అపేర్ అధికారులు చెప్తున్నారు.

ఇప్పుడు కొత్తపట్నంలోనేకాక, దంసం రొంకాలపి. డి. రి. కాలనీలలో కూడా గృహనిర్మాణం జరుగుతూంది. చింతల్, దేవరంపాడు, పాదర్తి, బాకిరేవుమిట్ట, పట్టిరెడ్డి, రాజుపాళెం, ఈతముక్కల తదితర గ్రామాలలో త్వరలో నిర్మాణం మొదలౌతుందట.

'అపేర్' స్వచ్ఛంద సంస్థగా బట్టి ఇందులో లోపాయికారి పుడదని ఆశించవచ్చు కానీ, సంవత్సరం దాటినా ఇప్పటికింకా గృహనిర్మాణం సగభాగం కూడా పూర్తికాలేదెందువల్ల?

—కొరవ 10 పేజీలో


**Zarina Fancies**

**జరీనా ఫ్యాన్సీస్**

18, జలగం వెంగళరావు బిల్డింగ్స్ - ట్రంకురోడ్డు - నెల్లూరు

PHONE : 1896 P. P.

తమకు కావలసిన సూట్‌కేసులు, ప్రెజెంటేషన్ ఆర్టికల్స్, అన్ని కాస్మాటిక్స్ బ్యాంగిల్స్ వ్యానిటీ బ్యాగ్స్, ప్లాస్టిక్ వైరు బ్యాగులు, టేబిల్ క్లాత్ తదితర ప్లాస్టిక్ వస్తువులు అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు మావద్ద సరసమైన ధరలకు లభించును

అన్నపూర్ణా గోల్డ్ కవరింగ్ ఆభరణములు అన్నివయసులవారికి లభించును.

ఒకసారి మా షాపుకు విచ్చేసి కావలసిన అన్నిరకములు ఎన్నిక చేసుకొనవచ్చును.

నిరంతరం మీ సేవను కాంక్షించుచున్నాము.






Grant. SW. 55 Tel

# రాష్ట్ర రాజకీయాలు

(12 వ పేజీ తరువాయి)

వూహించడం కష్టంకాదు.

విమాన ప్రమాదాలు చెన్నారెడ్డికి హాని కరంకావడంలేదు సరిగదా, ఒకవిధంగా లాభదాయకంగా పరిణమిస్తున్నాయని ఒకరు చేసిన వ్యాఖ్య అవాస్తవికంకాదు. హైదరా బాదులో జరిగిన ప్రమాదంలో ఆయన నిరపాయంగా బయటపడ్డారు; సంజయ్ ప్రాణం తీసిన ప్రమాదం రాజకీయంగా ఆయనకు వెసలుబాటును కల్గించింది అనే అభిప్రాయంలోకూడా నిజం లేకపోలేదని పిస్తుంది. ప్రస్తుతానికి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిత్వానికి నేగి లేదనే అనుకోవచ్చు ఈ విషాదవాతావరణంలో ప్రధాని, ముఖ్య మంత్రులమార్పువంటి సమస్యలను ఆలో చించలేదు; అటువంటి వాటిమీద దృష్టిని సారించలేదని పరిశీలకుల వూహ. ఏమైతే నేమి చెన్నారెడ్డి అదృష్టవంతుడు.

అసమ్మతీయులది వాగాడంబరమేకాని, సంఖ్యాబలం లేదనేది మొన్న పి సి సి అధ్యక్షుడు ఆటీక్ ప్రకటననుబట్టి తెలు స్తుంది. మామూలుగా ప్రకటనల్లో ఎప్పుడూ ఆ నలుగురైదుగురు పేర్లుమాత్రమే కన పడుతుంటాయి. శ్రీనివాసులురెడ్డి, బి.టి. ఎల్. ఎన్. చౌదరి, సీతారామయ్య, మరొకరిద్దరు పేర్లు వస్తుంటాయి కాని ముఖ్యమంత్రిమీద కేంద్రానికి ఇచ్చిన ఆరో పణ పత్రంలో 63 సంతకాలున్నాయట. ఆరాతీస్తే అందులో ఫోర్జరీ సంతకాలే అత్యధికమని తేలినట్లు చెప్తున్నారు. రిజి స్టేటర్లుకాని వారి పేర్లకూడా అందులో వున్నాయట. అందులోవున్న పేర్లవారం దరినీ విచారించినట్లున్నారు; తాము సంతకం చేయలేదనేవాళ్లే ఎక్కువమంది అట.

ఇది నిజమైతే తీవ్రమైన విషయం. అందులో కాంగ్రెస్ అధ్యక్షుడికిచ్చిన ఆరో పణ పత్రం కాదిది; కేంద్ర ప్రభుత్వాని కిచ్చింది. ఇది ఫోర్జరీ అని రుజువైతే, వాళ్ళమీద చర్య తీసుకోవలసి వుంటుంది. కనీసం పార్టీ అయినా ఏదో ఒక చర్య తీసుకోవాలి. లేకుంటే పరువు తక్కు వగా వుంటుంది.

చర్యసంగతి ఎటున్నా దీనివల్ల అసమ్మ తీయుల బూటకపు బలం బట్టబయలై పోయింది! ★

## సినిమా

(9వ పేజీ తరువాయి)

వయచేసేవంటారు. ఈరెండుస్టేషన్ల సంగతి బాగాతెలిసినవారు. ఆమాటకొస్తే ఢిల్లీ బొంబాయి స్టేషన్ల పరిస్థితులుకూడా ఏమంత మెరుగుగ్గాలేవని ఇంగ్లీషు పత్రికల్లో టి.వి. ప్రేక్షకులురాసే ఉత్తరాలుచూస్తే తెలు స్తుంది. నిజానికి భారతీయ టెలివిజన్‌కు యింకా శైశవదశ దాటలేదు. ఈదశలో ఇండియాలో కలర్ టి. వి. ప్రవేశపెట్టే పథకాలు రూపొందిస్తున్నారు కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీ వసంతసాదే. కలర్ టెలివిజన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన సంకేతమనీ, పాకిస్తాన్, బంగ్లా దేశ్, శ్రీలంకవంటి చిన్నచిన్న యిరుగు పొరుగు దేశాలలో కలర్ టి. వి. వుండగా ప్రపంచప్రజలు మరచిపోయిన బ్లాక్ అండ్ వైట్ టి. వి. ని పట్టుకుని వేలాడడం వెనుకపడడమవుతుందని మంత్రిగారి వాదన. బోయింగ్ విమానాలొచ్చాకకూడా మనం డకోటాలనే వాడుతున్నామా! అలాగే అలాగే యిదీని అన్నారాయన. నిజమేకానీ అభివృద్ధిచెందిన దేశాలలో ఇంటికొకటి వుండేఅవకాశాలుండి. మనదేశంలో ఇన్ని టి.వి తయారీకంపెనీలున్నట్టి, నెలలో కల్లు కట్టుకునిపోరుతున్నా జనాలలో 1% కూడా టి. వి: కొన్నుకూపవలలేవు. కొనుగోలు శక్తియేది? బడ్జెటు వస్తుందంటేనే జనం భయంతో గుండెలగిపెచ్చే ఈ దేశంలో అయిదారువేలుపోసి టి. వి. లు కొనే దెవరు? గ్రామపంచాయతీలకొని పూరి ప్రజలకు టి.వి. కార్యక్రమాలు ప్రదర్శిం చాలని సాఠేగారు సూచిస్తున్నారుకానీ. అది ఆచరణలో సాధ్యమయ్యేదేనా?

### రంగూన్ రౌడీలో హీరో రామారావా?

బొంబాయి రాబోతోక పెద్దమనిషి 'ఫిలిం ఫేర్' (జూన్ 16-30, 1980) పత్రి కలో ఫిలింఫేర్ అవార్డులుపొందిన దక్షి ణాది చిత్రాలను, కళాకారులను పరిచయం చేస్తూ రాసినవ్యాసంలో దాసరి నారాయణ రావుని గురించి రాస్తూ అక్బర్ పయస్ ప్రదర్శించిన తెలుగుసినిమారంగానికి సం బంధించిన మిడిమిడిజ్ఞానం యిది. పైగా, తెలుగు సినిమాహీరోలలో ఎక్కువమంది భక్తిరస చిత్రాలతో, పౌరాణికగాథ చిత్రా లతోనే ప్రసిద్ధులై స్థిరపడ్డారట. శోభన్ బాబు సాంఘిక చిత్రాలలో నటించి అగ్ర శ్రేణికి చేరినవారిలో ముఖ్యుడట! ఇలాగ సాగింది పయస్‌గారి ధోరణి. ఇది చాలా చిన్నతప్పులే నిజానికి రంగూన్‌రౌడీలో రామారావు నుజాత నటించారని రాసి నందుకుమాత్రాన తెలుగుసినిమాకి వాటిల్లిన విపత్తుమేమీలేదు కానీ, 'ఫిలింఫేర్' వంటి పత్రికలుకూడా యిలాగ కల్పిసమాచారం అందించేవాటినీ, తగిన మనుషుల్ని కలుసు కొని సమాచారం సేకరించే ఓర్పూ నేర్పూ లేనివారినీ యిలాంటి పనులకు యెందుకు వినియోగిస్తుందో తెలియదు.

## అల్లుడుపట్టిన భరతం

(9 వ పేజీ తరువాయి)

కుంచే. కనీసం వ్యక్తిగతంగానైనా ప్రతి ఘటించడం చేయకూడదా?

ఈ చిత్రకథగురించి చర్చ అనవసరం, కథలకు, కథకులకు, దేశం గొడ్డుబోయి నట్లు, ఎక్కడో కాశీమజిలీ కథలకాలంనాటి అసహజమైన, అసభ్యమైన, అవాస్తవిక మైన, అనాగరికమైన పాతచింతకాయ పచ్చడి కథను తీసుకొచ్చి చిత్రంగా మల చారు. ఈ కోవలోవచ్చిన ఎన్నోచిత్రమో ఇది; కథలోకాదు, కథనంలోకూడా కొత్త దనమేలేదు. పాటలు మాటలు వగైరాలు కూడా మొదుబారి. ముక్కుకుంపుకొడుతున్న పాటలు తెలుగు సినిమా మొస్తరులోనే వున్నాయి. దీనిగురించి ఇక చర్చఎందుకు?

ఇందులో కృష్ణంరాజు హీరో; సరి తమకో, ప్రేక్షకలోకంలో ఒకస్థాయి, అంతస్తువున్న నటులాయన. ఇటువంటి చిత్రాలకు ఒప్పుకోవడం దేనికి? జయ సుధ, రంగనాథ్, అల్లురామలింగయ్య, రమాప్రభ వగైరాలు మిగతా నటులు. ★

## ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

కృష్ణతో తీస్తున్నారా?

జ: ఇంకా నిర్ణయించినట్టులేదు.

కె. వి. సత్యనారాయణ గూడూరు

ప్ర: సినిమా శతదినోత్సవం జరుపుకున్న పుడు బహుమతులు (?) నటీనటు లకు ఎందుకివ్వాలి? చిత్రం విజయ వంతం కావటానికి కారకులైన ప్రజ లకు ఆ ఖర్చుతో యేదైనా ఉపకారం చేయవచ్చుకదా?

జ: మీ ఆలోచన బాగుంది. కానీ విజయో త్సవం జరుపుకునే హక్కు వీరందరికి ఉండి కెప్పుడూ వుంటుంది. ఇలాగే చేయ మని ఏ నిర్మాతనూ మనం శాసించ లేము. మీ సూచనని గమనించమని నాకు తెలిసిన నిర్మాతలకి చెపుతాను.

ప్ర: సుజాత మాతృభాష ఏది? ప్రాంత పూరు యేది?

జ: సుజాత మాతృభాష మళయాళం. పుట్టింది శ్రీలంకలో. కొన్నాళ్ళ కేరళ లోని ఎర్నాకులంలో వుండి మద్రాసు వచ్చింది.

పసుపులేటి బాబూరావు కావలి

ప్ర: ఇప్పట్లో ఎన్. టి. రామారావుగారి రేటెంత?

జ: ఆయన అడిగినంత. ★




## ప్రకటన

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, కొండా పురము గ్రామము, చిమ్మిలి రాఘవయ్య కుమారుడు చెంచయ్య తెలియజేయునది ఏమనగా-

నాకు కావలి తాలూకా, కొండాపురము గ్రామములో యిండ్లు, ఎ 6.50 సెం.లు మాగాణి ఎ 2.00, తోట ఎ 10.00 మెట్టభూమి యున్నది. ఈ ఆస్తియంతయు నేను స్వార్జితముగా సంపాదించుకొన్న ఆస్తి అయివున్నది. నాకు చిమ్మిలి మాల కొండయ్య అను కుమారుడు కలడు. సదరు ఆస్తిలో నా కుమారునకు ఏలాంటి హక్కు-స్వాతీనములున్నూ లేవు అతను చెడు అలవాట్లకులోనై ఋణములు వగైరాలు చేయుచూ భూములను అమ్మివేయ ప్రయత్నము చేయుచున్నాడు. నా కుమారుడు చేయు ఋణములుగానీ, అడుమానములుగాని, నన్ను గాని, నా ఆస్తినిగాని బద్దగించవు. గమనిక యావన్మందికి యిందుమూలముగా తెలియ జేయుడమైనది.

ఇట్లు
చిమ్మిలి చెంచయ్య
22-6-80

# రాష్ట్ర రాజకీయాల మీద సంజయ్ మరణం ప్రభావం?

సంజయ్ ఆకస్మిక మరణం కొందరికి సర్వస్వం కోల్పోయినట్లు, నిరాధారులైనట్లు విషాదము, నిర్వేదము కల్గిస్తే: కొందరికి గండం గడచినట్లు, బెడద వదలినట్లు సంతోషం కల్గించివుంటుంది. బయటకు అందరూ బొటబొట కన్నీరు కార్చినా, గుండె గుద్దుకుంటూ సంతాప ప్రకటనలు చేసి, అంతరంగికంగా వాస్తవ పరిస్థితి ఇదీ, ఇం. కాం. లో, ప్రభుత్వాల్లో సంజయ్‌మాట వేదంగా చెల్లింది అవుతున్నది. అతని దయవుంటే ఎంతపైకి అయినా ఎగ్రాకవచ్చు. లేకుంటే పాతాళానికి తొక్కబడవచ్చు అనే అభిప్రాయం ఏర్పడింది. అందువల్లనే సంజయ్ అంటే కొందరికి భయం. కొందరికి భక్తినూ.

మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు సంజయ్ ప్రభావం ద్వివిధంగా వుంటుంది. హితైషి అని నెత్తిన బెట్టుకొనేవారు, బ్రతుకుజీవుడా అని భావించేవారు వుంటారు. అసమ్మతీయులనబడేవారు సంజయ్‌గాంధీమీద ఎన్నో ఆశలు పెట్టుకొని వున్నారన్న సంగతి జగద్విదితం. తరచుగా ఢిల్లీకి పోయిరావడం, చెన్నారెడ్డిని దింపివేయడానికి గరువు విధ్ధయించి పరివారం చేయడం జరుగుతూనేవుంది. దానికితోడు ఇటీవల ముఖ్యమంత్రిమీద వ్యక్తిగతంగా అధికార దుర్వినియోగము, అవినీతి ఆరోపణలు బహిరంగంగా చేయడం, కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. బాహాటంగా ముఖ్యమంత్రిని మద్దతును వుపసంహరించుకొనేందుకు తమకు అనుమతివ్వవలసిందిగాకూడా అసమ్మతీయులు కోరినట్లు వార్తలువచ్చాయి. వీరు ఇంత నిర్భయంగా విచ్చలవిడిగా వీరవిహారం చేయుటకు ఢిల్లీలో మద్దతు వుండడమే కారణమని వూహించడం జరుగుతున్నది: ఊహించడమే కాదు, తమకు సంజయ్‌గాంధీ ఆశీర్వచనాలున్నట్లు వీరు చెప్పుకోవడంకూడా జరుగుతున్నది. ఇదంతా వుత్త బూకరింపులని, ప్రచారాలని అనుకోవడానికి, తనకు వీటితో సంబంధం లేదని సంజయ్‌గాంధీ ఖండించలేదు. దాన్నిబట్టి అసమ్మతీయులకు ఆయన మద్దతు లేదని ఎట్లా అనుకోవడం?

> మా రాజకీయ పరిశీలకుడు

ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు కాబట్టి మార్చగలిగాడుకాని, ఆయన్ను మంత్రివర్గంనుంచి తొలగించలేకపోయాడు. తాను సంజయ్‌గాంధీ స్వంత శిష్యుణ్ణని, ఆయన అండతో చెన్నారెడ్డిని తొలగించి, తాను ముఖ్యమంత్రి కాగలనని షష్ఠ్యర్థరితుండినాడు. సంజయ్ అనుయాయులను తీసుకరావడం, విందులు చేయడం, నిధులు సమర్పించడంవంటి కార్యకలాపాలు జరుపుతుండినాడు సంజయ్ కోర్కమీదనే భాస్కరరావు ఒరిస్సా, తమిళనాడు ఎన్నికల ప్రచారానికి పోయినట్లుకూడా ప్రచారంజరిగింది. చెన్నారెడ్డిని దించడానికి వేరులవారీ కార్యసరళికూడా సిద్ధమైందని ఆ వర్గాలలో అనుకొంటుండిన మాట బయటకుపొక్కింది

ఇటువంటి పరిస్థితిలో సంజయ్ హఠాన్మరణం అసమ్మతీయులను హతాశులను చేయడం సహజం. వారి పట్టుకొమ్మ విరిగిపోయిందనడంకూడా అతిశయోక్తికాదు. సంజయ్‌గాంధీ కొత్తగా రాజకీయాలలోకి దించిన ఆయన అనుచరులైన యువకులే దరికానస్థితిలోవున్నారు. అటువంటప్పుడు ఇక్కడ అసమ్మతి వర్గీయుల స్థితిని

—కొరవ 11 వ పేజీలో

గొప్ప తగ్గింపుధరలు! స్టాకు ఉన్నంతవరకే!

## పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

సుబేదారుపేట :: నెల్లూరు

**26-6-80 ప్రారంభం**

ఈ క్రింది స్టాకుకు

**20 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును**

అమెరికన్ ఎంబ్రాయిడరి సారీస్, సిఫాన్ ప్రింటెడ్, టెరీన్ ప్రింటెడ్ అర్గండి, పెమ్మి అర్గండి, క్యామిరిక్ ప్రింటెడ్ చీరలు. కోటా ప్రింటెడ్, నైలెక్స్, కోస్మా నైలెక్స్, ప్రింటెడ్ చీరలు, బనారస్, అర్గంటి చీరలు, వెంకటగిరి చీరెలు, షోలాపూర్ శిల్క్ బెడ్‌షీట్స్, వులెన్ రగ్గులు, చిన్నవారికి పెద్దవారికి రెడీమేడ్ దుస్తులు, టెరికాటన్ షర్టింగ్సు, టెరిన్, స్పన్ షర్టింగ్సు, పాలిస్టర్, స్పన్, టెరిన్, టెరివూల్, ప్యాంట్ బిట్స్ రకములు.

ఈ క్రింది స్టాకుకు

**10 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును**

బెన్ని టెరీన్, బెన్ని టెరికాటన్ షర్టింగ్సు, బెన్ని స్కూల్ యూనిఫారములు, బెన్ని టర్కీటవల్స్, బెన్ని డ్రిల్స్.

—పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్స్

## లలితా శంకర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

హెడ్డాఫీసు :
మద్రాసు
ఫోన్ : 423548

***

బ్రాంచి :
14/306, ఏ౦డ్పైపై, రావుపేధి
నెల్లూరు-1 ఫోన్ : 2464

## ప్రారంభోత్సవం : 2-7-80

ఈ ప్రారంభోత్సవ సమయమున

తమ అమూల్య చిత్రావళిని మా పంపిణీసంస్థకు అందించి, మా సంస్థకు మార్గదర్శి అయిన ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత స్వర్గీయ శ్రీ ఆల్లారెడ్డి శంకరరెడ్డిగారికి భక్త్యాంజలిని,

మా సంస్థ నిర్మాణానికి పూర్తిసహకారాన్ని అందించిన డాక్టర్ డి. శ్రీనివాసులురెడ్డిగారికి కృతజ్ఞతాంజలిని

ఘటిస్తున్నాము.

డి. కమలాకరరెడ్డి
లలితా శంకర్ ఫిలింస్ అధినేత

మా సంస్థ విడుదలచేస్తున్న తొలిచిత్రం : మహత్తర పౌరాణికచిత్రం "లవకుశ"
2-7-80 నుండి సంగం శ్రీ మారుతీమహల్‌లో

త్వరలో- నెల్లూరులో "చరణదాసి"

నెల్లూరుజిల్లాకు వ్యాపారవిషయములపై బ్రాంచి ఆఫీసులోనే సంప్రదించగోరుచున్నాము.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore(AP)